మధ్యయుగ ప్రపంచం

1. ప్రపంచ చరిత్రలో మధ్య యుగంగా నిర్ణయించిన కాలం?

జ. క్రీ.శ 5 నుంచి క్రీ.శ 15వ శతాబ్దం వరకు

2. మధ్య యుగాన్ని యూరప్ ఖండంలో ఏమని పిలుస్తారు?

జ. మలీ యుగం

3. క్రూసేడులు అంటే?

జ. మత యుద్ధాలు

4. క్రూసేడులు ఎవరెవరి మధ్య జరిగాయి?

జ. మహ్మదీయుల, క్రైస్తవుల మధ్య

5. ఎవరితో ఏర్పడిన సాంస్కృతిక సంబంధాలు యూరప్‌లో పునరుజ్జీవనానికి కారణమయ్యాయి?

జ. అరబ్బులతో

6. మధ్య యుగ కాల ముఖ్య లక్షణం?

జ. భూసామ్య పద్ధతి నెలకొని ఉండటం

7. మధ్య యుగంలో భూస్వామ్య విధానం వల్ల నూతనంగా ఏర్పడిన సామాజిక వర్గం?

జ. మధ్యతరగతి ప్రజలు

8. మధ్య యుగంలో గ్రామీణ రైతులను ఎలా పిలిచేవారు?

జ. సర్ఫ్‌లు

9. కాన్‌స్టాంటినోపిల్ నగరంగా ప్రసిద్ధి చెందింది?

జ. బైజాంటైన్(గ్రీకు)

10. బైజాంటైన్ అద్భుత నిర్మాణంగా పేర్కొన్న చర్చ్?

జ. సెయింట్ సోఫియా చర్చ్

11. బైజాంటైన్ సామ్రాజ్యాన్ని తురుష్కులు ఎప్పుడు ఆక్రమించారు?

జ. క్రీ.శ 1453

12. ఇస్లాం మత స్థాపకుడు?

జ. మహ్మద్ ప్రవక్త

13. ఏ పర్వత ప్రాంతంలో మహ్మద్ ప్రవక్త నిత్యం ధ్యానం చేసేవాడు?

జ. హీరా పర్వతం

14. మహ్మద్ ప్రవక్తను 'నీవే భగవంతుని ప్రవక్తవు' అని ప్రవచించిన దేవదూత?

జ. జిబ్రాయిల్

15. మహ్మద్ ప్రవక్త మక్కాను వదిలి మదీనాకు వెళ్లడాన్ని ఎలా పిలుస్తారు?

జ. హిజ్రా

16. ఏ సంవత్సరం నుంచి తమ శకం ఆరంభమైందని ముస్లింలు భావిస్తారు?

జ. క్రీ.శ 622

17. ఇస్లాం అంటే?

జ. లొంగి ఉండుట(ఆత్మ సమర్పణం)

18. ప్రతి ముస్లిం తన జీవితంలో ఆచరించాల్సిన ఎన్ని సూత్రాలను ఖురాన్ ప్రస్తావించింది?

జ. 6

19. 'అల్లా' పేరు మీద పేదలకు దానధర్మాలు చేయడాన్ని ఏమంటారు?

జ. జకాత్

20. మహ్మద్ ప్రవక్త మరణానంతరం ఇస్లాం మత విస్తరణకు కృషి చేసిన వారు?

జ. ఉమయ్యద్ ఖలీఫాలు

21. ప్రాచీన భారతదేశ విజ్ఞానాన్ని యూరప్‌కు చేరవేసిన వారు?

జ. అరబ్బులు

22. భారతీయ విద్వాంసులను 'బాగ్దాద్'కు ఆహ్వానించిన ఖలీఫా?

జ. హరూన్

23. ఆంగ్ల భాషలోకి ప్రవేశించిన అరబ్బీ పదాలు?

జ. లెమన్, షుగర్, సిరప్, బజార్, ఆల్జీబ్రా

24. భారతదేశంలో మధ్యయుగంగా గుర్తించిన కాలం?

జ. క్రీ.శ 7 నుంచి 18వ శతాబ్దం వరకు

25. అరబ్బులు 'సింధు దండయాత్ర' చేసిన సంవత్సరం?

జ. క్రీ.శ 712

26. ఏ సంవత్సరంలో మొదటి పానిపట్టు యుద్ధం జరిగింది?

జ. క్రీ.శ 1526

27. మెఘలాయి పాలనా పద్ధతులు ఆరంభించిన వారు?

జ. షేర్షాసూరి

28. గురునానక్ ఎవరి బోధనల ద్వారా ప్రభావితుడయ్యాడు?

జ. కబీర్

29. నూతన తర్క శాస్త్రానికి పునాది వేసిన వాడు?

జ. వాసుదేవ సార్వభౌమ

30. ఏ మొఘల్ చక్రవర్తి కాలంలో రామాయణ, మహాభారతాలను సంస్కృతం నుంచి ఇతర భాషల్లోకి అనువదించారు?

జ. అక్బర్

31. ఉపనిషత్తులను అనువదించిన 'దారాషుకో' ఎవరి కుమారుడు?

జ. షాజహాన్

32. అక్బర్‌నామాను రచించిన వారు?

జ. అబుల్ ఫజల్

33. అమర గానాన్ని వర్ణించిన అంధ కవి?

జ. సూర్‌దాస్

34. 'అపర వాల్మీకి'గా ప్రసిద్ధి చెందిన వాడు?

జ. తులసీదాస్

35. అమీర్‌ఖుస్రూ కనిపెట్టిన నూతన వాద్యం?

జ. ఖయి

36. అక్బర్ ఆస్థానంలో ఉన్న ప్రముఖ గాయకుడు?

జ. తాన్‌సేన్

37. అక్బర్ సమాధి ఉన్న ప్రదేశం?

జ. సికిందరా

38. మొగల్ కాలంనాటి నిర్మాణాల్లో గోడలను అలంకరించేందుకు ఏయే మత పద్ధతులను అనుసరించారు?

జ. హిందూ, జైన మత పద్ధతులు

39. జహంగీర్ కళాపోషణకు నిదర్శనమైన ఉద్యానవనాలు ఎక్కడ ఉన్నాయి?

జ. లాహోర్

40. హుమయూన్‌ను మనదేశానికి పిలిపించిన ప్రముఖ పర్షియన్ చిత్రకారులు?

జ. మీర్‌సయ్యద్ ఆలీ, ఖ్వాజా అబ్దుల్ సయ్యద్

41. పత్తి పంటలో భారతదేశం ప్రపంచానికే నిధి అని అభివర్ణించిన వాడు?

జ. బెర్నియర్

42. ఏ వంశపు రాజుల కాలంలో చైనాలో ప్రభుత్వద్యోగులను పరీక్షల ద్వారా ఎన్నుకునే విధానం అమల్లోకి వచ్చింది?

జ. టాంగ్ వంశం

43. చైనాలో 'సుంగ్' వంశపు పాలనలో ఆర్థిక వ్యవస్థలో వచ్చిన గొప్ప మార్పు?

జ. పేపరు కరెన్సీని ప్రవేశ పెట్టడం

44. చేతి వేళ్ల గోళ్లను పెంచి వాటికి వెండి తొడుగుల్ని పెట్టుకున్న వారు?

జ. చైనీయులు

45. చైనాలో బౌద్ధ మతం క్షీణించడానికి కారణం?

జ. కన్ఫ్యూషియస్ మత ఆవిర్భావం

46. 'ఉదయించే సూర్యుని భూమి'గా ప్రసిద్ధి చెందిన దేశం?

జ. జపాన్

47. జపాన్ వారి పితృదేవతారాధనను ఏమని పిలుస్తారు?

జ. షింటోయిజమ్

48. మధ్య యుగ జపాన్‌లో నిజమైన అధికారం ఎవరికుండేది?

జ. భూస్వాములకు